# National Voters Day Awareness program at Dravidian University

24.01.2020

National Voters Day (NVD) Awareness Programme was conducted in Dravidian University Campus in collaboration with Eenadu News Paper on 24/1/2020, the day before NVD.

This programme was organised with an objective to make the students aware of the issues like, the importance of National voters Day, the Right to vote provided by the Constitution, the age required to vote without any discrimination and the power of vote in Democracy etc,. Many students, scholars and faculty members participated in the event.

NSS coordinator Dr.S. Chinna Redaiah while addressing the gathering described the right to vote as life of Democracy. Prof. C.Varadarajulu Naidu, Dr. B.Tirupati, Prof. V.Lokanadham, Mrs V. Mercy Jyothi, made people aware of NVD with their speeches. Research scholars and some of the senior students encouraged their fellow student to utilize their Right to Vote for a Stronger Democracy. Finally the programme was conducted successfully with the coordination of NSS Programme officers, Dr.M.C. Keshava Murthy, Dr.D.Sripriya and Mrs. V.Mercy Jyothi.







జాతీయ ఓటర్ల దినోత్సవం
అవగాహన సదస్సు
NSS మరియు ఈనాడు
DRAVIDIAN UNIVERSITY
NSS


జాతీయ ఓటర్ల దినోత్సవం
అవగాహన సదస్సు
NSS మరియు ఈనాడు
24.01.2020


జాతీయ ఓటర్ల దినోత్సవం
అవగాహన సదస్సు
NSS మరియు ఈనాడు
24.01.2020


STERIMAX
అవగాహన సదస్సు
NSS మరియు ఈనాడు
24.01.2020


STERIMAX
అవగాహన సదస్సు
NSS మరియు ఈనాడు
24.01.2020


NSS మరియు ఈనాడు
24.01.2020
DRAVIDIAN UNIVERSITY



ఈనాడు
epaper.eenadu.net




# ఓటు.. ప్రజాస్వామ్యానికి ఊపిరి

✦ 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు పొందాలి
✦ 'ఈనాడు' అవగాహన సదస్సులో ఆచార్య చిన్నరెడ్డెయ్య

**ద్రావిడ విశ్వవిద్యాలయం (కుప్పం గ్రామీణ), న్యూస్ టుడే:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు ప్రజాస్వామ్యానికి ఊపిరి..అని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. చిన్నరెడ్డెయ్య పేర్కొన్నారు. కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగంలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా ఓటుహక్కును కల్పించిందని.. ఈ ఓటును ఎన్నికల్లో ప్రలోభాలకు లోనుకాకుండా పాదర్శకంగా వినియోగించుకోవాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. మాజీ రిజిస్ట్రార్, బయోటెక్నాలజీ విభాగం ఆచార్యులు వరదరాజులునాయుడు మాట్లాడుతూ.. ఓటు అనే ఆయుధంతో మంచి నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఆచార్యులు భూక్యా తిరుపతి మాట్లాడుతూ.. ప్రజలకు మంచి చేసే నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. సదస్సులో బయోటెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీప్రియ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య చిన్నరెడ్డెయ్య, వర్సిటీ ఆచార్యులు వరదరాజులునాయుడు, శ్రీప్రియ తదితరులు ❖ సదస్సుకు హాజరైన బయో టెక్నాలజీ విభాగం విద్యార్థులు

## అలసత్వం వీడి హక్కు పొందాలి



భారతదేశంలో అత్యధిక శాతం యువత ఉన్నా.. కేవలం 25 శాతం మంది మాత్రమే ఓటుహక్కు పొందుతున్నారు. దేశ భవిష్యత్తు కోసం.. ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలంటే యువత ముందుకొచ్చి ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి. చదువుకున్న యువత ఓటు ప్రాధాన్యం తెలుసుకుని గ్రామీణ ప్రజలకు చైతన్యం కల్పించాలి.
**-ఆచార్య లోకనాథ వల్లూరి, బయోటెక్నాలజీ విభాగం**

## ఓటుహక్కుపై చైతన్యం..



దేశ, రాష్ట్ర రాజకీయాల్లో మంచి నాయకులు రావాలంటే యువత కీలక పాత్ర పోషించాల్సి ఉంది. ఓటు అనే ఆయుధంతో మంచి నాయకులను ఎన్నుకున్నప్పుడే అన్నిరంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుంది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటుహక్కుపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను కూడా నిర్వహించాం. ఓటుహక్కు వినియోగంపై భవిష్యత్తులో మరిన్ని చైతన్య కార్యక్రమాలను చేపడతాం. **-మెర్సీ జ్యోతి, ఎడ్యుకేషన్ విభాగం.**

## ఓటుహక్కు పొందాలి



భారత ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ పొందాలి. ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవాలంటే చదువుకున్న యువత ప్రలోభాలకు దూరంగా ఉండాలి. అప్పుడే నిజమైన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం ఉంటుంది. **-ఝాన్సీరాణి, ఎమ్మెస్సీ**

## మంచివారైతేనే ఓటు



ఎన్నికల్లో పోటీచేసే వారు ప్రజలకు మంచి చేసే వారైతేనే ఓటు వేయాలి. లేకుంటే నోటాకు ఓటు వేయడమే మంచిది. ఎన్నికలప్పుడు నాయకులపై విరక్తితో ఎన్నికలకు దూరంగా ఉంటారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇష్టంలేనప్పుడు ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా కల్పించిన నోటాను సద్వినియోగం చేసుకోవాలి. **- ఉదయ్‌కుమార్, ఎమ్మెస్సీ**

## మందుకు ఓటేయవద్దు



ఎన్నికలొస్తే నాయకులిచ్చే మందు. . డబ్బుకు ఓటేయొద్దు. దీనివల్ల అభివృద్ధిని మన చేతులతో అడ్డుకున్నట్లే. ప్రలోభాలకు లోనుకాకుండా మంచి నాయకున్ని ఎన్నుకున్నప్పుడే సమాజం బాగుపడుతుంది. **-తిరుమలేష్, బీఎస్సీ**

## ప్రశ్నించే హక్కు కోల్పోతాం



భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోకుంటే నాయకులను ప్రశ్నించే హక్కు కోల్పోతాం. అందుకే ప్రతిపౌరుడు తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలి. ఓటు విలువపై ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు చైతన్యం కల్పించాలి.
**-చైతన్య, పరిశోధక విద్యార్థి**


Date : 25/01/2020 EditionName : ANDHRA PRADESH PageNo : 02